



ఉట్నూర్ ఏటీసీ భవనంలో చురుకుగా నడుస్తున్న పనులు

ఆధునిక సాంకేతిక విద్య వైపు.. అడుగులు

- ఉమ్మడి జిల్లాలో ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ)
- అధునాతన సాంకేతిక కోర్సులు
- ఈవీఎం చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు
- బోథ్ నియోజకవర్గంలో ఏటీసీ ఏర్పాటుకు ప్రణాళిక
- ఉట్నూర్‌లోని గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థకు కొత్త కళ
- పీఎం విశ్వకర్మ ద్వారా 129 మందికి శిక్షణ
- ఐటీఐ విద్యార్థుల ఆన్ జాబ్ ట్రైనింగ్ పూర్తి



● ఉట్నూర్‌లో నిర్మాణం పూర్తయిన ఏటీసీ భవనం

ఉట్నూర్, మే 25(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరగడకుండా ఉండడానికి ఆధునిక సాంకేతిక విద్య (స్కిల్ డెవలప్‌మెంట్) అందుబాటులోకి తేవాలని భావించిన సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు 33 జిల్లాలో 75 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీ)లు నిర్మాణంలో ఉన్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తొలి పర్యటనలో భాగంగా దావోస్‌లో పర్యటించి టాటా టెక్నాలజీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 75 ఏటీసీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్, ఆదిలాబాద్, జన్నారం, మంచిర్యాల, శ్రీరాంపూర్, మందమర్రిలలో ఏటీసీలు నిర్మిస్తున్నారు. ఒక్కో ఏటీసీ నిర్మాణానికి రూ.40 కోట్లు కేటాయిస్తుండగా.. అందులో భవనం నిర్మాణానికి రూ.4.75 కోట్లు కేటాయించారు. టాటా టెక్నాలజీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.35.25 కోట్లతో ఆధునిక సాంకేతిక విద్యకు కావాల్సిన పనిముట్లు, సాంకేతిక అవసరాలకు వినియోగిస్తుం డగా భవన నిర్మాణ పనులను రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న 75 ఏటీసీల నిర్మాణానికి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడంతో ఏటీసీ భవనాల నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. టాటా టెక్నాలజీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇప్పటికే 11 రాష్ట్రాలలో ఆధునిక సాంకేతిక విద్యను అందించడానికి ఏటీసీలు నిర్మించి కృషి చేస్తున్న సంస్థ తెలంగాణ రాష్ట్రంలో 12వ రాష్ట్రంగా ఆధునికసా ంకేతిక విద్య అందించడానికి కృషి చేస్తుంది.

అధునాతన సాంకేతిక కోర్సులు

పదవ తరగతి వరకు చదువుకున్న యువతకు ఆధునిక సాంకేతిక విద్య అవకాశాలు కల్పించి వారిని సాంకేతిక రంగంలో తీర్చిదిద్దడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడానికి టాటా టెక్నాలజీ లిమిటెడ్ కృషి చేస్తుంది. ఉట్నూర్‌లోని ఏటీసీ నిర్మాణం జూన్ ఆఖరి వరకు పూర్తి చేసి అన్ని వసతులు కల్పించి జూలై మాసంలో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా వర్చువల్ అనాలసిస్ అండ్ డిజైన్ కోర్సులు రెండు బ్యాచులకు గాను 48 సీట్లు కేటాయించి రెండేళ్ల పాటు శిక్షణ ఇస్తారు. అలాగే ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ రెండు బ్యాచులకు గాను 20 సీట్లు కేటాయించి ఒక ఏడాది శిక్షణ ఇస్తారు. సీఎన్సీ మిషినింగ్ టెక్నీషియన్ రెండు విభాగాలకు గాను 48 సీట్లు రెండు సంవత్సరాలు శిక్షణ ఇస్తారు. అంతేకాకుండా ఆటిట్యూడ్ మ్యానుఫ్యాక్చరింగ్ త్రిడీ ప్రింటింగ్ టెక్నీషియన్ రెండు విభాగాలు 40 సీట్లు ఏడాది శిక్షణ ఇస్తారు. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్ ఫ్యాక్చరింగ్‌లో రెండు విభాగాలు మొత్తం 40 సీట్లు ఉన్నాయి. యేడాది శిక్షణ ఇస్తారు. అలాగే, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్‌లో రెండు విభాగాలు, 48 సీట్లు, రెండు సంవత్సరాలు శిక్షణ ఇవ్వనున్నారు.

ఈవీఎం చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు

ఉట్నూర్‌లో టాటా టెక్నాలజీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నెలకొలుపుతున్న ఏటీసీలో ఈవీఎం వెహికల్ చార్జింగ్ స్టేషన్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఉట్నూర్ ఏటీసీతో పాటు రాష్ట్రంలో నెలకొల్పుతున్న 75 ఏటీసీలలో ఆరు కోర్సులలో సాంకేతిక విద్య అందించడానికి ఒక్కొక్క ఏటీసీకి 12 మంది ఇన్‌స్ట్రక్టర్లను టాటా టెక్నాలజీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నియమిస్తున్నారు. ఐదేళ్ల పాటు బోధన సిబ్బందిని నియమించుకొని సాంకేతిక విద్య అందించడంతో పాటు ఐటీఐలోని ప్రభుత్వ ఇన్‌స్ట్రక్టర్లకు కూడా శిక్షణ కల్పించి ఐదు సంవత్సరాల తర్వాత ఏటీసీలను ఐటీఐలకు అప్పగిస్తారు.

హాస్టల్ వసతి కల్పిస్తే మరింత బాగుంటుంది

: శ్రీనివాస్ రోడ్ల, ప్రిన్సిపాల్ ఐటీఐ, ఉట్నూర్



అభివృద్ధి చెందుతున్న ఐటీఐకి గిరిజన విద్యార్థులు బాగా చదువులో రాణించాలంటే ప్రత్యేక వసతి గృహం కూడా ఎంతో అవసరం. 1984లోనే రెసిడెన్షియల్ ఐటీఐగా ప్రారంభించారు. కానీ వసతి గృహాలు ఏర్పాటు చేయలేదు. ఫలితంగా గిరిజన విద్యార్థులు సీట్లు కల్పించినప్పటికీ శిక్షణలు మధ్యలోనే వదిలేసి వెళ్లిపోతున్నారు. ఉట్నూర్ ఐటీఐకి దశాబ్దం క్రితమే ప్రత్యేక హాస్టల్ మంజూరు కాగా, కొమురంభీం ప్రాంగణంలో స్థలం కూడా కేటాయించారు. 134 మంది విద్యార్థులు చదువుకోవడానికి వీలున్న ఈ ఐటీఐకి తోడు టాటా టెక్నాలజీ ఆధ్వర్యంలో ఏటీసీ ఏర్పాటు అవుతున్నందున బాల బాలికలకు ప్రత్యేక హాస్టళ్ల సౌకర్యం కల్పిస్తే మరింత బాగుంటుంది.

బోథ్‌లో ఏటీసీ ఏర్పాటుకు ప్రణాళిక

ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గంలో పారిశ్రామిక శిక్షణ సంస్థ లేకపోవడంతో జిల్లా కలెక్టర్ సూచన మేరకు బోథ్ నియోజకవర్గంలో ఒక అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సూచనప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తుంది. బోథ్ మండలంలోని పొచ్చెర వద్ద ఏటీసీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తుంది.

ఏటీసీ నిర్మాణంతో కొత్త కళ

నాలుగు దశాబ్దాల క్రితం ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో కొమురంభీం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థకు ఏటీసీ నిర్మాణంతో కొత్త కళ వచ్చింది. 1984లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థ కోసం నిర్మించిన నాటి వర్క్‌షాపులు శిథిలదశకు చేరుకుంటు న్నాయి. ఈ శిక్షణ సంస్థలో ఎలక్ట్రీషియన్, కోప, స్టెనోగ్రఫీ ఇన్ ఇంగ్లీష్, డ్రాఫ్స్ మెన్ సివిల్, వెల్డర్, ట్విట్టర్, మోటార్ మెకానిజం వెహికల్ లాంటి శిక్షణలు ఇస్తున్నారు. కానీ గత కొన్నేళ్లుగా మోటార్ మెకానిక్, ఫిట్టర్‌లను బోధించడానికి జన్నారం నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన ఇన్‌స్ట్రక్టర్ పని చేస్తున్నారు. సివిల్ రెండు యూనిట్లు ఉన్న కావాల్సిన సిబ్బంది లేరు. పది మంది ఇన్‌స్ట్రక్టర్ల ఖాళీలు ఉండిపోయాయి. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన ఐటీఐ భవనంలోని వర్క్‌షాపులకు రేకులు ఊడిపోగా.. కొన్నింటికి పగుళ్లు తేలాయి. ఇదేకాకుండా ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్, రూఫ్‌ల మరమ్మతుల కోసం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తాకు తెలపడంతో ఇంజనీరింగ్ అధికారుల ద్వారా అంచనాలు తయారు చేశారు. రూ.16.80 లక్షలు అవసరమని తెలపడంతో నిధులు కూడా మంజూరు చేశారు. ఇంజనీరింగ్ అధికారులు టెండర్ పిలిచినప్పటికీ.. కాంట్రాక్టర్లు గత నాలుగు నెలలుగా పనులు చేయడానికి ముందుకు రావడం లేదని తెలుస్తుంది.

మొత్తం 129 మందికి శిక్షణ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమం ద్వారా 129 మందికి ఐదు రోజుల శిక్షణ ఇచ్చారు. 18 చేతివృత్తుల వారికి

(తరువాయి 6వ పేజీలో...)



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నాయీ

కుల వృత్తులను కాపాడుతామని సీఎం హామీ : నాయీబ్రాహ్మణ సంఘం

ఉట్నూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి కులవృత్తులను కాపాడుతామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంబి శ్రీనివాస్‌నాయీ తెలిపినట్లు ఉట్నూర్ డివిజన్ అధ్యక్షుడు ఘర్షకుర్తి వెంకటేశ్ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో ఆదివారం కలిసి నాయీబ్రాహ్మణ సమస్యలను తమ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయీ వివరించారన్నారు. ఈ సందర్భంగా పంబి శ్రీనివాసు నాయి కలసి వినతిపత్రం సమర్పించారని తెలిపారు. ఇతర కులస్తులు సెలూన్, బార్బర్‌షాపులు పెట్టకుండా ఒక కఠినమైన జీవో తేవాలని కోరగా.. ఈ సమస్య ఒక్క తెలంగాణ రాష్ట్రంలోని నాయీబ్రాహ్మణులదే కాకుండా దేశంలోని 29 రాష్ట్రాలలో కూడా తమ కులస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శ్రీనివాస్ నాయీ సీఎంకు వివరించినట్లు తెలిపారు. ఇతర కులాల వారు మా వృత్తిలోకి రాకుండా ఒక జీవో తెచ్చి దేశంలో నాయీబ్రాహ్మణ కుల మనుగడను కాపాడాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందన్నారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారని వెంకటేశ్ తెలిపారు. ము ఖ్యమంత్రి హామీ పట్ల ఉట్నూర్ మండలం నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



కుటుంబ సభ్యుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బాధవత్ ఖిర్యా

బహుమతులు కాదు.. బంధాలు ముఖ్యం

● తన 100వ జన్మదిన వేడుకల్లో ఖిర్యా

నేరడిగొండ, మే 25 (ఆంధ్రజ్యోతి): బహుమతులు కాదు బంధాలు ముఖ్యమని 100వ సంవత్సర జన్మదిన వేడుకలో బాధవత్ ఖిర్యా అన్నారు. వాగ్దారి గ్రామానికి చెందిన బాధవత్ ఖిర్యా 100వ జన్మదిన వేడుకలను నాలుగు తరాల కుటుంబ సభ్యుల సమక్షంలో వాగ్దారి వద్ద ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కొడుకు, కోడళ్లు, బిడ్డలు, అల్లుళ్ళు మనుమరాళ్ళు వివిధ ప్రదేశాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వివిధ ఉద్యోగాల్లో స్థిర పడ్డ వాళ్ళు దాదాపు 200 మంది వచ్చారు. వంద వయస్సులో సైతం తన పనులను తానే చేసుకుంటున్న బాధావత్ ఖిర్యాను అభినందనలు తెలిపారు.

31నుంచి జొన్నల కొనుగోలు కేంద్రం మూసివేత

సోనాల/బోథ్, మే 25(ఆంధ్రజ్యోతి): బోథ్ వ్యవసాయ మార్కెట్లోని జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల31వ తేదీ నుంచి శాశ్వతంగా మూసి వేస్తున్నట్లు సెంటర్ ఇన్‌చానర్జి గోలి స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతులు ఇట్టి విషయాన్ని గమనించి తమ పంటను 31వ తేదీ లోపు పంటను యార్డుకు తీసుకు రావాలని రైతులు సహకరించాలని కోరారు.

నేడు, రేపు మూత్నూర్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు : ఏవో

ఇంద్రవెల్లి, మే 25 (ఆంధ్రజ్యోతి): ఈనెల 26, 27న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించి ఖరీఫ్ సీజన్‌లో సాగు విధానంపై రైతులకు అవగాహన కలిపంచడం జరుగుతుందని వ్యవసాయ అధికారి రాథోడ్ గణేష ఆదివారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈనెల 26న గౌరపూరలో ఈనెల 27న ముత్నూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్, అగ్రికల్చర్ యూనివరిసటీ నుంచి వస్తున్న శాస్త్రవేత్తలతో రైతులకు సాగు ఖరీఫ్ సాగు విధానంపై అన్ని విధాలుగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద మొత్తంలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

● ఎంపీ గోడం నగేష్ ● ఘనంగా మాన్కపూర్ సమీపంలోని కొమురంభీం స్టడీ సర్కిల్ రజతోత్సవ వేడుకలు ● పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు

గుడిహత్నూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): చదువుతోనే సమాజంలో ఉన్నత స్థాయి గుర్తింపు లభిస్తుందని ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆదివారం మండలంలోని మాన్కపూర్ సమీపంలో ఉన్న కొమురంభీం స్టడీ సర్కిల్ రజతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీ నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ ఆరోజుల్లో చదువుకోవడానికి అవకాశాలు తక్కువగా ఉండేవి, తాము ఉన్నత చదువులు చదువులేక పోయామన్నారు. ఈ కాలం నాటి విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశాలు చాలా ఉన్నాయని కేబీఎస్‌సి స్టడీ సర్కిల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది ఆదర్శంగా నిలవడం అభినందనియమన్నారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ విద్యార్థులను చదువుకోవడానికి ప్రోత్సహించాలన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి వహిస్తున్నారన్నారు. ఆదివాసీలు తమ ఆచార సంప్రదాయాలను మరిచిపోవద్దని, రాబోయే తరం కోసం కాపాడుకోవాలన్నారు. ఉన్నత ఉద్యోగాలు సాధించిన ఉద్యోగులు రాబోయే యువతీ, యువకులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేబీఎస్ ఫౌండేషన్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, రిటైర్డ్ డీఎంహెచ్‌వో తొడసం చందు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్ జిల్లా సార్ మేడి మెస్రం దుర్గు పటేల్ పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

● ఇచ్చోడలో మువ్వన్నెల రెపరెపలు

ఇచ్చోడ: ప్రధాని మోదీ నాయకత్వంలో బ్రహ్మాస్త్రం వంటి సైనిక శక్తి భారత్ సొంతమని, ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశ శక్తి ప్రపంచానికి తెలిసిందని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ దిగ్విజయ యాత్ర, భారత సాయుధ దళాల గౌరవ సూచికంగా ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులతో అపరేషన్ సిందూర్ త్రివిధ దళల సంఘీభావ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. 11 ఏళ్ల భాజపా పాలనలో ఎక్కడా బాంబు పేలుళ్లు జరగలేదని, గతంలో కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులు జరిపిన పేలుళ్లలో చాలా మంది ప్రాణాలు కోల్పోయినా నాటి పాలకులు ఏమాత్రం చలించలేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, రాష్ట్ర నాయకులు ముస్తపురే ఆశోక్, మహిళా నాయకురాలు జ్యోతిరెడ్డి, నాయకులు సుమాన్‌బాయి, చంద్రకాంత్, మండల నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ గోడం నగేష్



ఇచ్చోడలో నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ, నాయకులు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష

మావల, మే 25(ఆంధ్రజ్యోతి): గ్రామ పాలన అధికారుల నియామకం కోసం రాత పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు నలంద డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగింది. మొత్తం 83 మంది అభ్యర్థులకు గాను 73 మంది పరీక్ష హాజరయ్యారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సందర్శించి హాజరు శాతాన్ని పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ శ్యామలదేవి, ఆర్డీవో వినోద్‌కుమార్‌లు ఉన్నారు.

● డీసెట్ పరీక్షకు 95 మంది హాజరు

జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలల్లో డీసెట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. డీసెట పరీక్షకై 101 మందికి గాను 95 మందికి హాజరైనట్లు పరీక్ష చీఫ్ సూపరింటెండెంట పుల్లారావు తెలిపారు.

మహారాష్ట్ర నుంచి ఇచ్చోడకు నకిలీ విత్తనాల సరఫరా

● పట్టుకున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు



నకిలీ విత్తనాల ప్యాకెట్లు

ఇచ్చోడ, మే 25(ఆంధ్రజ్యోతి): జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. మండలంలోని ఇస్లాంనగర్ గ్రామానికి చెందిన జాదవ్ గజానంద్ అనే వ్యక్తి వద్ద 9 బస్తాలు, కోకస్‌మన్నూర్ గ్రామంలోని రవీందర్ వద్ద 12 బస్తాలు, శివకుమార్ వద్ద 6 బస్తాలు లభ్యమయ్యాయి. వీరిని విచారించగా.. మండల కేంద్రంలోని ఓ విత్తన దుకాణానికి సంబంధించిన వ్యక్తి వద్ద నుంచి తీసుకున్నట్లు వారు తెలిపారు. పాటు మండలంలోని కోకస్‌మన్నూర్, ఇస్లానగర్, గుడిహత్నూర్ మండలంలో తనిఖీలు కొనసాగుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ అధికారి రమేష్ తెలిపారు. ముక్రా(బి) గ్రామానికి చెందిన అడవ్ రవికాంత్ మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన విత్తనాలను తనతో పాటు మరికొందరికి విక్రయిస్తున్నట్లు ఎంక్వైరీలో తేలింది. ఇచ్చోడలోని ఓవిత్తన దుకాణానికి సంబంధముందన్నారు. ఈ మేరకు వీరిపై కేసులు నమోదు కాగా.. రవికాంత్ పరారీలో ఉన్నారు.

'..వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి'

ఇచ్చోడ, మే 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల గ్రామాలల్లో అమాయక రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను అంటగట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. ఆదివారం ఇచ్చోడలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మండల కేంద్రంతో పాటు మండలంలోని డీలర్లపై నిఘా పెట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంగానే మార్కెట్లో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా అమ్ముడు పోతున్నాయన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేయాలన్నారు. మారుమూల గ్రామీణ అమాయక రైతులను ఆసరాగా చేసుకుని నకిలీ పత్తి విత్తనాలు అంటగడుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అనిల్, మోహన్, మాణిక్‌రావ్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంగెపు బొర్రన్న

దాబాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ

● నిషేధిత రంగుల వినియోగం ● అనుమతులు లేకుండానే దాబా హోటల్ నిర్వహణ ● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

బోథ్/సోనాల, మే 25(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలోని దాబా హోటల్లో శనివారం భోజనం చేసేందుకు వెళ్లిన యువకుడికి అన్నంలో బొద్దింక ప్రత్యక్షం కావడం జరిగింది. అయితే ఈ విషయం 'ఆంధ్రజ్యోతి'లో రావడంతో జిల్లా అధికారులు స్పందించారు. అందులో భాగంగానే ఆదివారం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి మెట్టిపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో దాబా హోటల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్లోని వంటగదిని పరిశీలించి అందులో వాడుతున్న నిషేధిత రంగులను స్వాధీనం చేసుకున్నారు. అంతేగాక రిఫ్రిజిరేటర్‌లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సేకరించి పరీక్షల కోసం పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.

● నోటీసు జారీ..

హోటల్ నిర్వహణ విషయమై అధికారులు సంబంధిత హోటల్ వారికి ఆదివారం నోటీస్ ఇవ్వడం జరిగింది. ఎలాంటి అనుమతులు లేకుండా హోటల్‌ను నిర్వహించడం జరుగుతుందని అంతేగాక నిబంధనలకు విరుద్ధంగా ఆహారంలో పలు నిషేధిత రంగులు వాడుతున్నారని అధికారులు గుర్తించారు. దీంతో నోటీసు జారీ చేయడంతో పాటు ఏడు రోజులలో సమాధానం ఇవ్వాలని లేకుంటే తదుపరి చర్యలు తప్పవని అధికారులు పేర్కొన్నారు. అధికారులు వచ్చిన సమయంలో హోటల్ యజమాని లేకపోవడంతో అందులో అన్ని తానై విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తికి నోటీసు అందించారు.

● రూ.రెండు వేల జరిమానా

అనుమతి లేకుండా దాబాను నిర్వహిస్తుండడంతో పాటు పారిశుధ్యం పాటించడం లేదని ఎంపీఈవో ప్రత్యేక అధికారి మహేందర్ రెడ్డి గుట్ట పక్క తండ గ్రామ కార్యదర్శి ద్వారా నోటీసు జారీ చేసి రూ.రెండు వేల జరిమానా విధించారు. వ్యాపారాలకు అనుమతులు ఉండాలని అందులో పనిచేసే కూలీలకు ఇన్సూరెన్స్ ఉండాలని అధికారులు సూచించారు. అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తే సీజ్ చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు. తనిఖీలలో సోనాల మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డితో పాటు గుడిసెట్టి సిబ్బంది అజీర్ షకీల్ తదితరులు ఉన్నారు. హోటల్లో సేకరించిన ఆహార పదార్థాలను పరీక్షలకు పంపించడం జరుగుతుందని వచ్చిన రిపోర్టు ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.



వంటకాలలో వినియోగించే విషపూరిత రంగులను పారబోస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు



సోనాలలోని దాబా హోటల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● 16 సంవత్సరాలకు కలుసుకున్న ఝరి పూనగూడ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ● విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల బాధ్యత ● రిటైర్డ్ ఏజెన్సీ డిప్యూటీ డీఈవో లక్ష్మణ్



● ఝరి పూనగూడ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

తలమడుగు, మే 25 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఝరి పూన గుడా ఆశ్రమ పాఠశాలలో ఆదివారం ఘనంగా ఆదివాసి విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పాఠశాలలో చదువుకున్న 2009-10 బ్యాచ్ ఈ చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విద్యార్థులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలలో మొదటిసారిగా జరుపుకోవడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఏజెన్సీ డిప్యూటీ డీఈవో గట్టిగా లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. గత 16 ఏళ్ల క్రితం విద్యార్థులు చదువు నేర్పించినప్పటికీ ఇప్పటికే గుర్తుంచుకొని పిలవడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో కొంతమంది విద్యార్థులు ఉద్యోగ. ఉపాధ్యాయ రాజకీయ వ్యవసాయ. ఇతర రంగాల్లో స్థిరపడ్డారన్నారు. వారి పిల్లలను కూడా మంచి చదువులు నేర్పించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఇందులో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిషికాత్, నీలగిరి ప్రభాకర్, ప్రకాష్, సుంగు తెలంగాణరావు దీపక్, ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తాంసిలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

● స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం..

తాంసి: 25 ఏళ్ల తరువాత ఒక చోట కలిశారు. 78 మంది విద్యార్థులు కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 2000 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. తాంసి జడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు సుంకిడి ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలలో ఘనంగా నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులు హరిప్రసాద్, రాధాకృష్ణ మూర్తి, వాసంతి, గంగయ్య, దేవిదాస్ రుక్మారెడ్డి, సందీప్‌రెడ్డి, లింగారెడ్డి, గంగారాం, మహేందర్ తదితరులకు స్వాగతం పలికి సరస్వతి చిత్ర పటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సీను, మనిలతలు మాట్లాడుతూ 25 సంవత్సరాల తరువాత స్నేహితులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లు ఝూన్సీ, గీత, యాదవ్‌రెడ్డి, ఆశన్న, వెంకన్న, దశరథరెడ్డి, మహేందర్, రవి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడలో 25ఏళ్ల తర్వాత ఒక చోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు

● గురు శిష్యుల ఆత్మీయ సమ్మేళనం

ఇచ్చోడ: పాతికేళ్ల క్రితం కలిసి చదవుకున్న విద్యార్థులు చదువుకున్న ఊరిలో ఆదివారం సందడి చేశారు. ఇచ్చోడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఇచ్చోడ మండల కేంద్రంలోని అభినందన్ గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. నాటి గురువుల్ని సన్మానించారు. జ్ఞాపికాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకున్న విద్యార్థులంతా రోజంతా సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



కోర్సులతో ఏర్పాటు చేసిన బ్రోచర్

ఆధునిక సాంకేతిక విద్యవైపు అడుగులు

(5వ పేజీ తరువాయి...)

కార్పెంటర్ (సుతార్) శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐదు రోజుల శిక్షణ అందించడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రోజుకు రూ.500తో పాటు ఐదు రోజుకు రూ.2500, అదనంగా రూ.వెయ్యి కలిపి.. ఒక్కొకరికి రూ.3500 చెల్లించారు. ఇదికాకుండా వారికి ఉపాధి కల్పించాలని భావించిన ప్రభుత్వం బ్యాంకు రుణానికి అర్హులైన వారికి బ్యాంకు ద్వారా రూ.లక్ష రుణం కూడా ఇప్పించారు. గత అక్టోబరులో మహారాష్ట్రలోని వార్ధ నుంచి వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి వార్షికోత్సవంలో ఉట్నూర్ ఐటీఐకి రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చి పెట్టింది. ఇదేకాకుండా గత సెప్టెంబరు మాసంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పీఎం సూర్యఘర్ ముక్త్ బిజిలి యోజన కార్యక్రమంలో భాగంగా రెండు బ్యాచ్‌లు ఏర్పాటు చేసి 35 మందికి శిక్షణ కల్పించారు.

విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్

ఉట్నూర్ గిరిజన పారిశ్రామిక శిక్షణ సంస్థలో చదువుకుంటున్న ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్ శిక్షణ పొందుతున్న 33 మంది విద్యార్థులకు ఆన్‌జాబ్ ట్రైనింగ్ మూడు నెలలు కల్పిస్తున్నారు. హైదరాబాద్‌లోని డైనమిక్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ బాలనగర్, డైనమిక్ ఎరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆదిభట్లలో శిక్షణ ఈనెల 20న పూర్తి చేసుకున్నారు. మూడు నెలల శిక్షణ కాలంలో ఒక్కో విద్యార్థికి భోజన వసతి సౌకర్యం కల్పించడంతో పాటు రూ.3వేల వంతున పారితోషకం కూడా కల్పించారు.

డ్రగ్స్ అధికారుల తనిఖీ సమాచారంతో మెడికల్ షాపుల మూత

బోథ్, మే 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారులు దాడులు చేయడంతో సమాచారం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన మెడికల్ షాపులో యజమానులు దుకాణాలను తెరవకుండా మూసి ఉంచారు. అయితే విషయం తెలియని సామాన్య ప్రజలు మెడికల్ షాపులకు వచ్చి వెనుక తిరిగి పోయారు.

నార్నూర్‌లో ట్రైబల్ మ్యూజియానికి సిద్ధమవుతున్న భవనం

నార్నూర్, మే 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఉన్న పాత మండల పరిషత్ కార్యాలయాన్ని ఇక ముందు ట్రైబల్ మ్యూజియంకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఆదివారం భవనంపై ఉన్న పాత రేకులు తీసి కొత్త రేకులు వేయడానికి పని మనుషులు, సంబంధిత అంశాలపై ఎంపీడీఓ గంగాసింగ్‌ను వివరణ కోరగా.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భవనం మరమ్మతులు చేసి ట్రైబల్ మ్యూజియంకు ఉపయోగానికి తేవడానికి సిద్ధం చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.



మ్యూజియం ఏర్పాటుకు సిద్ధమవుతున్న భవనం ఇదే..

లారీ, మోటార్ సైకిల్ ఢీకొని ఒకరి మృతి

● కేటీసీ వాహనాలపై చర్యలు తీసుకోవాలని కొత్తూరు గ్రామస్థుల ఆందోళన

తలమడుగు, మే 25(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సుంకిడి గ్రామ అంతరాష్ట్ర రహదారిపై లారీ మోటార్ సైకిల్ ఢీకొని ఒకరు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మైలారపు శంకర్(44) అనే వ్యక్తి మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన అత్తగారు నాందేవ్ ఇంటికి వచ్చి తిరిగి ప్రయాణంలో ఆదిలాబాద్ వెళ్తుండగా.. సుంకిడి గ్రామం వద్ద అతివేగంగా వెళ్తున్న కేటీసీ వాహనం మోటార్ సైకిల్‌పై వెళ్తున్న శంకర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ కేటీసీ వాహనాలు అతివేగంతో నడపడం వల్లనే ప్రమాద జరిగిందని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలోనూ కేటీసీ వాహనాల వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగినా.. సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టడం లేదన్నారు. అనంతరం మరో కేటీసీ వాహనం రావడంతో ఆ వాహనాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. కాగా సంఘటన స్థలానికి రూరల్ సీఐ ఫణిందర్ ఎస్సై రాధిక చేరుకొని రోడ్డు ప్రమాదనికి గురై మృతి చెందిన పరిశీలించి 108 వాహనంలో మృతదేహాన్ని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు. కాగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి న్యాయం చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు పోలీసులకు విన్నవించారు.



మృత దేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

గుడిహత్నూర్, మే 25(ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన బీజేపీ నాయకులు పలువురు ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని. బీజేపీ మాటలు తప్ప ఏమీ చేయలేదన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కేవలం సర్వేల పేరిట ప్రజలను మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆడే శీలా, నాయకులు ఆకతి రవి, బాలాజీ పటేల్, సనసే మాధవ్, కరాడ్ బ్రహ్మనంద్, కే రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్ గోండు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏర్పాటు

బోథ్, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలం రాజ్ గౌడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం పాట్నాపూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు నైతం జైతూ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మండాడి శంభు అధ్యక్షులు తోడసం భూమన్న, ప్రధాన కార్యదర్శిగా మండాడి నాగరావ్, కోశాధికారిగా మడావి లాలుదేవ్‌లతో పాటు సలహాదారులుగా పందరం శంకర్, ఆర్ఎస్ నాగరావు, వెంకట్రావు, దేవేందర్, మహిళా ప్రతినిధులుగా గంగామణి, విజయలక్ష్మిలను ఎన్నుకున్నారు.

విగ్రహ ఆవిష్కరణ కోసం గజేందర్‌కు ఆహ్వానం

నేరడిగొండ, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తర్నం గ్రామంలో జూన్ 3వ తేదీన చేపట్టనున్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనాలని తర్నం గ్రామస్తులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌ను కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇరకరి అడెల్లు, జుల సంతోష్, కుమరి ప్రవీణ్, బత్తుల రాహుల్, జుల అడెల్లు, మక్నూరి నరేష్, తదితరులు ఉన్నారు.

'10 ఏళ్లు ప్రేమించాడు.. ఇప్పుడేమో పెళ్లికి నిరాకరించాడు'

బోథ్, మే 25(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రానికి చెందిన ఓ యువతీ అదే గ్రామానికి చెందిన మల్యాల ఉదయ్ కిరణ్ అనే యువకుడిని గత పది సంవత్సరాలుగా ప్రేమిస్తున్నానని అయితే తనను మోసం చేశాడని కోరుకుంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేసింది. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తనకు జరిగిన అన్యాయాన్ని వివరించింది. 10 సంవత్సరాల కాలంగా ఉదయ్ కిరణ్ ను ప్రేమిస్తున్నానని అయితే తనకు తెలియకుండానే మాయ మాటలు చెప్పి మరో యువతీతో వివాహం చేసుకునేందుకు సిద్ధమయ్యాడని యువతి ఆరోపించింది. అయితే తనను ప్రేమించిన యువకుడు మే 17 వరకు కలిసి ఉన్నాడని అయితే ఆ తర్వాత తనను దూరం చేసేందుకు ప్రయత్నించాడని పేర్కొంది. తాను ప్రేమించిన యువకుని ఇంటికి వెళితే తనను ఇంట్లో నుండి వెళ్లగొట్టడం జరిగిందని తనకు జరిగిన అన్యాయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ప్రేమించిన యువకుడు మోసం చేస్తే తాను బ్రతకానని వాపోయింది. కాగా, యువతి ఫిర్యాదుతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



మాట్లాడుతున్న యువతి



మన్‌కీబాత్‌ను వీక్షిస్తున్న ఎమ్మెల్యే రామారావుపాటిల్

మన్‌కీబాత్‌ను వీక్షించిన ముధోల్ ఎమ్మెల్యే

భైంసా, మే 25 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి టీవీలో వీక్షించారు. పార్టీ భైంసా పట్టణ అధ్యక్షుడు రావుల రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనుపోతుల మల్లేశ్వర్‌తో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని టీవిలో వీక్షించారు. కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం ఎమ్మెల్యే రామారావుపాటిల్ మాట్లాడుతూ ప్రధాన మోదీ సారథ్యంలో త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ పూర్తి స్థాయిలో విజయవంతం అయిందన్నారు. సైనికుల సాహసోపేత దాడులతో బీకరిల్లిపోయిన పాకిస్తాన్ భారత్ ముందు మోకరిల్లిందన్నారు. ఇద్దరు మహిళ సైనిక కమాండర్‌లు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పాకీస్తానీల వెన్నులో వణుకు పుట్టించిందన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్ రూరల్: ప్రధాని మోదీ ప్రజలతో పంచుకునే మన్‌కీ బాత్ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉందని పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య అన్నారు. ఆదివారం రోజు మోదీ 122వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని పట్టణంలోని 248 బూత్‌లోని జిల్లా బీజేపీ కార్యాలయంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంజు కుమార్ రెడ్డి, రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు, ఉపాధ్యక్షురాలు వడ్లకొండ అలివేలు, కార్యదర్శి కోరిపెల్లి శ్రావణ్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అయ్యన్నగారి రాజేందర్, రజిని వైద్య, లలిత, ఆడెపు సుధాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కే. శ్రావణ్, వెంకటపతి, బట్టు లింబాద్రి పాల్గొన్నారు.

కడెం: మండలంలోని ఉండుపూర్ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ యాదవ్ గృహంలో బీజేపీ నాయకులతో కలిసి ఆదివారం వీక్షించారు. కార్యక్రమంలో కడెం మండల బీజేపీ అధ్యక్షులు కాశవేణి శ్రీనివాస్ యాదవ్, బూత్ కమిటీ అధ్యక్షులు అచ్చే రాజన్న, ప్రధాన కార్యదర్శి కొట్టే శేఖర్, ఎం. శంకరయ్య, కొంపెల్లి తిరుపతి, సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి చివరి విడత ఉపాధ్యాయుల శిక్షణ

● జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు

నిర్మల్ రూరల్, మే 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో చివరి విడత ఉపాధ్యాయ శిక్షణలు ఈ నెల 27 నుంచి 5 రోజులపాటు పట్టణంలోని నారాయణ పాఠశాలలో నిర్వహించబడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కేటాయించిన మండలాల నుంచి ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, తెలుగు, హిందీ, భౌతిక, రసాయ శాస్త్రం, జీవ శాస్త్రం విషయాలకు సంబంధించిన స్కూల్ అసిస్టెంట్, సీఆర్‌టీలు నారాయణ పాఠశాలలో ఈ నెల 27 నుంచి 31 వరకు నిర్వహించబడే ఐదు రోజుల శిక్షకు ప్రతీరోజు ఉదయం 9:30 నిమిషాలకు హాజరుకావాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో చెక్ ఇన్, చెక్ ఔట్ కావాలని, ఐదు రోజులు తప్పక హాజరైతేనే ఆన్‌లైన్‌లో అటెండెన్స్ సర్టిఫికెట్ వస్తుందని తెలిపారు. జిల్లాలోని కేటాయించబడిన ఉపాధ్యాయులు విషయాన్ని గమనించాలని ఈ సందర్భంగా కోరారు.

లక్ష్మణచాందలో వరిధాన్యం లారీ బోల్తా

● డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటున్న స్థానికులు

లక్ష్మణచాంద, మే25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రం-2 (లక్ష్మీ మహిళా గ్రామ సంఘం) నుంచి మామడ రైస్ మిల్లుకు వెళ్తున్న లారీ లక్ష్మణచాంద ఊరచెరువు కట్టపై ఆదివారం సాయంత్రం బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ 01ఎక్స్7969 నెంబర్ గల లారీ లక్ష్మణచాంద నుంచి చెరువు కట్ట పైగల రోడ్డు వెంట వయా కంజర్ మీద నుంచి మామడకు బయలుదేరింది. లక్ష్మణచాంద చెరువు కట్ట దిగే సమయంలో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు తృటిలో ప్రాణాపాయం తప్పినట్లు స్థానికులు పేర్కొన్నారు. అయితే ఈ ఘటనకు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. మామడ వెళ్లటానికి వయా కనకాపూర్ మీద నుంచి మంచి రోడ్డు సౌకర్యం ఉండగా ప్రమాదకరంగా ఉన్న కట్టపై నుంచి లారీ తీసుకెళ్లడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెప్తున్నారు. మామూలు వాహనాలు వెళ్లటమే కష్టంగా ఉన్న ఈ రోడ్డుపై హెవీ లోడ్ ఉన్న లారీ వెళ్లదని తెలిసినా డ్రైవర్ అత్యుత్సాహంతోనే ఇలా జరిగిందని చెప్తున్నారు. లారీ బోల్తా పడటంతో 677 బస్తాలు పడిపోయాయి. వర్షం కురిస్తే ఒక బస్తాలన్నీ తడిసి తీవ్రంగా నష్టం జరిగేదని చెప్తున్నారు.



ఊర చెరువు కట్టపై బోల్తా పడిన ధాన్యం లారీ

కొనుగోళ్లు చేపట్టాలని రైతుల ఆందోళన

లక్ష్మణచాంద, మే 25 (ఆంధ్రజ్యోతి) : వరిధాన్యం కొనుగోళ్లు వెంటవెంటనే చేపట్టాలని, తూకం వేసిన బస్తాలను వెంటనే రైస్‌మిల్లుకు తరలించాలని మండలంలోని మల్లాపూర్, పార్‌పెల్లి గ్రామాల రైతులు ఆదివారం ఆందోళన చేపట్టారు. పంట కుప్పలు కొనుగోలు కేంద్రంలో పోసి నెలలు గడుస్తున్నాయని, తూకం వేసిన బస్తాలు రైస్ మిల్లులకు తరలించకపోవటంతో వర్షానికి తడిసి మొలకెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ముందస్తు ప్రణాళిక లేకపోవటం వల్లనే రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అసహనం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచటంలోను, ఇతర ఏర్పాట్లు చేయటంలోను అధికారులు, ప్రభుత్వం విఫలమైందని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సత్వర చర్యలు తీసుకుని తడిసిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.



మొలక వచ్చిన వరి ధాన్యాన్ని చూపిస్తున్న పార్‌పెల్లి రైతు కంకళ్ల గోవర్ధన్



ఎడ్‌బిడ్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆర్ఐలు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ముథోల్, మే 25 (ఆంధ్రజ్యోతి) : గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో కల్లాల్లో ధాన్యాన్ని తడవకుండా రైతన్నలు నానా అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఆదివారం ఆర్ఐ నారాయణరావు పటేల్, సరస్వతీలు మండలంలోని ఎడ్‌బిడ్, వెంకటాపూర్, విట్టోలి, చించాల తదితర గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కురుస్తున్న వర్షాలకు రైతులు వద్దు కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా కల్పించారు. ఎడ్‌బిడ్, విట్టోలి, వెంకటాపూర్ గ్రామాల్లోని వరి కొనుగోలు కేం ద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం రైస్‌మిల్లర్లకు తరలించేందుకు లారీలను రప్పించి ధాన్యాన్ని తరలించే ఏర్పాటు చేశారు.

జాతీయ రహదారిపైనే వ్యర్థాలు

● పలువురు వ్యాపారుల నిర్వాకం ● తీవ్ర దుర్వాసన.. రాకపోకలకు ఇబ్బందులు

భైంసా, మే25 (ఆంధ్రజ్యోతి): ఇళ్లు, పరిసరాలు, పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఎలాంటి వ్యాధులు రావని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే చెబుతున్నాయి. చైతన్యం తీసుకు వచ్చేందుకు స్వచ్ఛభారత్ పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. అయినా మార్పు రావటం లేదు. భైంసా పట్టణం మీదుగా వెళ్లే జాతీయ రహదారిపై బాధ్యతారాహిత్యంతో వ్యర్థ పదార్థాలు పడేస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణ పరిధిలోని పలు వ్యాపారాలు చేసుకునేవారు రోజూ జాతీయ రహదారికి పక్కనే వ్యర్థ పదార్థాలు, కుళ్లిపోయిన అహార పదార్థాలు, చెత్త, చెదారాన్ని పారవేస్తున్నారు. కొంత మంది చికెన్ సెంటర్ల నిర్వాహకులు కోళ్ల వ్యర్థాలను జాతీయ రహదారి మార్గంలోని వంతెనను ఆనుకొని వదిలి పెడుతున్నారు. గాలికి చెత్తంతా జాతీయ రహదారిపై వస్తోంది. అటుగా వెళ్లే వాహనాల యజమానులు, ఆ ప్రాంతంలో కాలినడకన వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడ పడేసిన వ్యర్థాలు కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని జాతీయ రహదారి మీదుగా రాకపోకలు నిర్వహించే ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దుర్గంధంతో అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి జాతీయ రహదారిపై వ్యర్థాలు, చెత్తా, చెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





జాతీయ రహదారిని ఆనుకొని పారవేసిన చెత్త, చెదారం, వ్యర్థాలు



వంతెన వద్ద పారవేసిన కోళ్ల వ్యర్థాలు

కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన

కుంటాల, మే, 25 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలం భూ భారతి పథకంలో పైలట్ ప్రాజెక్టుకు ఎంపికైనందున గత పది హేను రోజుల క్రితం గ్రామాలలో లబ్ధిదారుల నుంచి సేకరించిన భూ సమస్యల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం మండలం కేంద్రం కుంటాలలో కొనసాగుతోంది. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ డిప్యూటీ తహసీల్దార్ నరేష్ గౌడ్‌తో పాటు సిబ్బంది విధుల్లో పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. కొద్దిరోజుల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి రైతుల భూ సమస్యలన్నీంటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

గజ్జలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

కుంటాల, మే25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాలలో స్థానిక గజ్జలమ్మ ఆలయానికి ఆదివారం భక్తజనం పోటెత్తింది. వర్షాకాలం సమీపిస్తుండడంతో ముఖ్యంగా రైతులు ఖరీఫ్ సీజన్‌లో నూతన పంటలను వేసుకునే సమయానికి ముందు స్థానిక గజ్జలమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తూ వస్తుండడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే ఆదివారం గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజ్జలమ్మకు ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బురదలో కూరుకుపోయిన లారీ

నర్సాపూర్(జి), మే25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి వరి ధాన్యం లోడు చేసుకున్న లారీ బురదలో కూరుకుపోయింది. శనివారం ట్రాక్టర్ల సహాయంతో లారీలో ఉన్న ధాన్యం బస్తాలను అన్‌లోడ్ చేసి ఇతర లారీలో ధాన్యాన్ని లోడ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి పడించిన పంటను అమ్ముకోవాలంటే రెట్టింపు ఖర్చులు అవుతున్నాయని వాపోతున్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

మామడ, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరిటికల్ గ్రామ సమీపంలోని గుర్రపు కుంటకట్ట వద్ద ఆదివారం విద్యుత్‌షాక్‌తో గేదె మృత్యువాత పడింది. గ్రామానికి చెందిన రమేష్ యాదవ్‌కు చెందిన బర్రె మేతకు వెళ్లగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ రూ.50 వేలు ఉంటుందని రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.



కొరిటికల్‌లో మృతి చెందిన గేదె



దేగాంలో శిథిలావస్థకు చేరుకున్న సహకార సంఘ భవనం

లక్షల వ్యయం.. నిష్ప్రయోజనం!

● శిథిలావస్థకు చేరుకున్న సహకార సంఘ భవనాలు
● అరకొర వసతులతో అద్దె భవనాల్లో నిర్వహణ
● ఇబ్బందులు పడుతున్న నిర్వాహణ అధికారులు

భైంసా, మే 25 (ఆంధ్రజ్యోతి): నిర్వహణ అధికారులు అవలంబించిన అలసత్వ విధానాలకు పాలకవర్గాల బాధ్యతారాహిత్య చర్యలు తోడవ్వడం మూలంగా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సహకార సంఘ కార్యాలయాలు నిరుపయోగంగా మారాయి. ఏళ్ల తరబడి వాటిని వినియోగించుకోక పోవడం మూలంగా ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకుని పనికిరాకుండా పోయే స్థితికి చేరుకున్నాయి. దశాబ్దన్నర కాలం క్రితం భైంసా డివిజన్ పరిధిలోని మాలేగాం, సుంక్లి, దేగాం, కల్లూర్, జౌళ గ్రామాల్లో రూ. 8లక్షలను వెచ్చించి సహకార సంఘ భవనాలను నిర్మించారు. ఒక్కో భవనంలో సహకార సంఘ చైర్మన్, నిర్వాహణ అధికారులకు ఒక్కో గదిని, సమావేశపు మందిరాన్ని, ఎరువులు తదితర వాటిని నిల్వగా ఉంచేందుకు గోడౌన్‌లను కలిపి కార్యాలయాలను నిర్మించారు. ప్రారంభంలో వీటి నిర్వాహణ సజావుగా సాగింది. అయితే తదనంతర కాలంలో చోటు చేసుకున్న మార్పుల మూలంగా వీటి వినియోగాన్ని అధికారులు విస్మరించారు. మండల, పట్టణ కేంద్రాల్లో అద్దె గదులను తీసుకుని సహకార సంఘ కార్యాలయ నిర్వాహణ ప్రక్రియలను నిర్వహించేందుకు మక్కువ చూపారు. దీనికి తోడు ప్రభుత్వం ఒక్కో మండలంలో రెండు నుంచి నాలుగు వరకు గల సహకార సంఘాలను కుదించి మండలానికి ఒక సంఘానికి మాత్రమే పరిమితం చేసింది. అంతేకాకుండా నియమ, నిబంధనలకు అనుకూలంగా ఎన్నికలు నిర్వహించక పోవడం, ఇన్‌చార్జీలు బాధ్యతగా వ్యవహరించకపోవడం లాంటి కారణాల మూలంగా లక్షలాది రూపాయలు వెచ్చించిన సహకార సంఘం కార్యాలయ భవనాలు నిరుపయోగంగా మారాయి. ఏళ్ల తరబడి వాటిని వినియోగించక పోవడం మూలంగా ప్రస్తుతం భవనాల పరిస్థితి శిథిలావస్థకు చేరుకున్నాయి. గ్రామాల్లో గల సంఘ భవనాలను కొద్ది మంది ఆక్రమించుకుని అందులో తమ సరుకులను ఉంచుకుంటుండగా గ్రామానికి బయట గల భవనాలు దుస్థితిలో ఉన్నాయి. కుంటాల మండలంలోని కల్లూర్ సహకార సంఘ భవనం పగుళ్లు తేలి పతనావస్థకు చేరుకుంది. సుంక్లి సహకార సంఘ భవనంలో నిరూపయోగంగా ఉంటుండటంతో యాచకులు అందులో తిష్టవేశారు. దేగాం సహకార సంఘ భవనం పూర్తి స్థాయిలో దెబ్బతిని ఎందుకు పనికిరాకుండా పోయింది. మాలేగాం భవనం పలువురు రైతులు తమ పరికరాలు పెట్టుకోవడానికి, పశువులను కట్టివేయడానికి వినియోగిస్తున్నారు. ప్రస్తుతం సహకార సంఘ కార్య కలాపాలు అరకొర వసతులతో ఉన్న అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. భైంసా సబ్ డివిజన్ పరిధిలోని బిద్రెల్లి సహకార సంఘం మం డలకేంద్రమైన ముథోల్‌లోని సొంత భవనంలో, కుభీర్ సహ కార భవనం సొంత భవనాల్లో కొనసాగుతుండగా మిగితావన్నీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ఇందులో వసతుల లేమితో పాటు సౌకర్యాలు కరువవ్వడంతో ఇటు నిర్వాహణ అధికారులు అటు సభ్యులు పాట్లు పడుతున్నారు. అధికార గణం శిథిలావస్థకు చేరుకున్న సహకార సంఘ భవనాలను వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపడితే ప్రయోజన కరంగా ఉంటుందని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



భైంసా అద్దెభవనంలో కొనసాగుతున్న మిర్జాపూర్ సహకార సంఘం



బోరు వద్ద పైపులైన్ కనెక్షన్ల ద్వారా 22 ఇళ్లకు సరఫరా అవుతున్న దృశ్యం

జలదాతకు హ్యాట్సాఫ్

● ఒకే బోరు.. 22 కనెక్షన్లు

ఇచ్చోడ, మే 25 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని టీచర్స్ కాలనీలో ఒకే బోరుకు 22 కనెక్షన్లు ఇచ్చారు. సమీపంలో బోర్లు వేసినప్పటికీ నీరు రాకపోవడంతో కాలనీలో నీరులేని వారందరికీ నీరు అందిస్తు న్నాడు ఇచ్చోడకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఆశోక్ జాదవ్. ఈ బోరు నుంచి 22 ఇళ్లకు పైపులైన్లు వేసుకొని నీటిని వినియోగిస్తున్నారు కాలనీవాసులు. తెల్లవారు జాము 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఒకరి తరువాత ఒకరి ఇంటికీ నీటి సరఫరా సాగుతునే ఉంటుంది. దాదాపు కాలనీలో నీటి లోటు ఉన్న అందరికీ నీటిని ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. విద్యుత్ బిల్లు, మరమ్మతుల కోసం పైపులైన్ వేసుకున్న వారి నుంచి కొంత సొమ్మును సేకరించి నీటిని సరఫరా చేస్తున్నారు.



నెత్తి మీద సరుకులు పెట్టుకుని కాలినడకన వెళుతున్న గిరిజనులు



బంధువుల ఇంటికి కాలినడకన వెళుతున్న మహిళలు



పల్లె వెలుగు బస్సు

కనిపించని పల్లె వెలుగు బస్సులు

● మహాలక్ష్మీ పథకానికి నోచుకోని గిరిజన మహిళలు ● కాలినడకనే మైళ్ల దూరం ● ఆర్టీసీ ఎం.డి.ప్రకటనతో ఆశల్లో పల్లెల ప్రజలు

తాంసి, మే 25 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తుంది. కాని నేటికీ అనేక గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. బస్సు ఎక్కుదాం అనుకున్నా ఆ బస్సు ఎలా ఉంటుందో తెలియదు అంటే అందులో ఎలాంటి అతిశయోక్తి లేదు. బస్సును చూద్దామనుకున్నా చూడలేకపోతున్నారంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం అవుతుంది. గిరిజన గ్రామాలు నేటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేకపోతున్నాయి. చిన్న పంచాయతీలుగా ఏర్పడితే అభివృద్ధి సాధ్యపడుతుందని కలలు కన్న తెలంగాణ ప్రజల ఆశలు నెరవేరడం లేదు. కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నరన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కొన్ని మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ బస్సులు లేక మైళ్ల దూరం కాలి నడకన ప్రయాణాన్ని సాగించాల్సిన పరిస్థితులు దాపురించాయి. తాంసి మండలంలో 14 గ్రామ పంచాయతీలు, రెండు అనుబంధ గ్రామాలు కలిపి మొత్తం 16 గ్రామాలు ఉన్నాయి. 32 కిలోమీటర్ల వైశాల్యంలో ఉన్న ఈ మండలం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉంది. కప్పర్ల నుంచి సుంకిడి వరకు 11 కిలోమీటర్లు రెండు లైన్ల బీటీ రోడ్డు నిర్మించారు. కాని ఈ రోడ్డు పై ఇప్పటి వరకు బస్సు నడవలేదు. దీంతో మహాలక్ష్మి పథకానికి గిరిజన మహిళలు నోచుకోవడం లేదని చెప్పవచ్చు. దీంతో మండల కేంద్రానికి వచ్చి పోయే వారికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండలకేంద్రం నుంచి అట్నంగూడ వరకు గల 10 కిలోమీటర్ల వరకు కూడా బీటీ రోడ్డు ఉంది. కానీ ఈ రోడ్డుపై కూడా ఇప్పటి వరకు పల్లెవెలుగు బస్సు నడ వలేదు. దీంతో ఈ రోడ్డుపై ఎనిమిది గ్రామాల ప్రజలు నిత్యం మైళ్ళ దూరం కాలినడకన వెళ్లి వారి ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. మండలంలోని 16 గ్రామాలకు గాను కేవలం నాలుగు గ్రామాలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉంది. ఇది కూడా ఒక్కో ట్రిప్పు మాత్రమే. ఇక బేతాళగూడ, అట్నంగూడ, అంబుగావ్, గిరిగావ్, లింబుగూడ గ్రామాలలో వర్షం పడితే పూర్తిగా బురదమయం అవుతాయి. బయటకు వెళ్లలేని పరిస్థితి దాపురిస్తుంది. ఎవరైనా బంధువుల ఇళ్లకు వెళ్లాలంటే వారు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు.

● మహాలక్ష్మీ పథకానికి గిరిజన మహిళలు దూరం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ప్రారంభమై 18 నెలలు గడుస్తుంది. అయితే తాంసి మండలంలోని చాలా గ్రామాలకు బస్సు లు నడవకపోవడంతో ఆ పథకానికి మహిళలు దూరం అయ్యారని చెప్పవచ్చు. నిత్యం చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఉచితంగా బస్సును సద్వినియోగం చేసుకుంటున్నప్పటికి తాంసి మండలంలో మాత్రం ఆ సదుపాయం లేకపోవడంతో మహిళలు ఉచిత ప్రయాణానికి దూరమవుతున్నారు. రేవంత్ సర్కార్ అయినా తమ కష్టాలు తీర్చాలని గిరిజన మహిళలు కోరుతున్నారు.

● చుట్టాల ఇంటికి వెళ్లాలంటే కాలినడకే..

తాంసి మండలంలోని సుమారు ఏడు గ్రామాల ప్రజలు బంధువుల ఇళ్లకు వెళ్లాలంటే 6 నుంచి 8 కిలోమీటర్ల దూరం కాలినడకతో వెళ్లాల్సిందే. కాలినడకన వెళితే తప్ప వారు ప్రైవేట్ వాహనాలను, గాని బస్సులను గాని ఎక్కే అవకాశం లేదు. దీంతో ముఖ్యంగా గిరిజనులు నిత్యం పడుతున్న బాధలు అంతా ఇంతా కావు. వీరి బాధలను అధికారులు చూస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు సర్వత వ్యక్తం అవుతున్నాయి. రేషన్ సరుకులను కూడా నిత్యం మోసుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

● ఆర్టీసీ ఎం.డి. ప్రకటనపై ఆశలు

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ ఎంజీ సజ్జనార్ సోమవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రతి పల్లెకు బస్సు నడుపుతామని ప్రకటన చేశారు. కొత్త బస్సులు కొనుగోలు చేసి ప్రయాణాన్ని మరింత మెరుగు పరుస్తామని ప్రకటించడంతో గిరిజనులో కొంత ఆశలు నెలకొన్నాయి. ఇక తమ గ్రామానికి బస్సు వస్తుంది. ఇక తాము కూడా బస్సులో ప్రయాణం చేయవచ్చన్న ఆలోచనలో పడ్డారు. మరి ఎండీ ఎప్పటి వరకు పల్లెలకు బస్సులు పంపుతారో, గిరిజనులు ఉచితంగా బస్సు ప్రయాణం ఎప్పుడు చేస్తారో వేచి చూడాల్సిందే.

● ఇప్పటి వరకు ఉచిత బస్సు ఎక్కలేదు



మా గ్రామానికి బీటీ రోడ్డు ఉంది. ఇప్పటి వరకు ఏ ఒక్క రోజు కూడా బస్సు రాలేదు. ఇప్పటి వరకు ఉచిత బస్సు ప్రయాణం చేయలేదు. మహాలక్ష్మి పథకం మాకు లేకుండా పోయింది. వెంటనే బస్సు నడపాలి.

- రుక్మాబాయి, అంబుగావ్



ఖానాపూర్‌లో చెత్తతో నిండిన మురికి కాలువ



హస్నాపూర్‌లో..



అల్లిగూడ రోడ్డు పక్కన నిల్చున్న మురికి నీరు

పారిశుధ్య లోపం.. ప్రజలకు శాపం!

● అస్తవ్యస్తంగా మురికి కాలువలు ● పొంచి ఉన్న వ్యాధులు

ఉట్నూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరిజన గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలకు శాపంగా మారింది. మరికొన్ని రోజుల్లో వర్షాకాలం సమీపిస్తుండడంతో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా లేకపోతే గిరిజన గ్రామాల ప్రజలు అంటు వ్యాధుల భారీన పడే అవకాశాలు మెండుగా ఉంటాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచ్‌ల ఎన్నికలు జరగక పోవడంతో కార్యదర్శులు స్థానికంగా ఉండక పోవడం వల్ల గిరిజన గ్రామాలలో పారిశుధ్య చర్యలు అంతంత మాత్రమే అవుతున్నాయి. ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ప్రధాన రహదారితో పాటు వివిధ వీధులలో కూడా మురికి కాలువలు సక్రమంగా లేక పోవడం వల్ల గత రెండు రోజులుగా కురుస్తున్న ఆకాల వర్షాలకు కూడా మురికి కాలవల్లో చెత్తా చెదారం చేరిపోయి మురికి నీరు నిలువ ఉండడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తమ దుకాణాల ముందే మురికి నీరు చేరడంతో ఇబ్బంది పడుతున్నామని హస్నాపూర్ గ్రామానికి చెందిన శోభ తెలిపారు. నడంగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఏంకా, వడోని, నడ్డంగూడా గ్రామాలలో కూడా పారిశుధ్య పనులు జరగడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అదే విధంగా లక్షెటిపేట, కామాయిపేట, ఏందా, తదితర గ్రామాల్లో కూడా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడంలో పంచాయతీలు విఫలమవుతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు.



ఏంకా గ్రామంలో శుభ్రం చేయని మురికి కాలువ

పొంచి ఉన్న వ్యాధులు..

ఉట్నూర్ ఏజెన్సీలో ప్రతియేటా వర్షాకాలం వచ్చిందంటే గిరిజన గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రభుత్వం ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య లోపం ఉండడం వల్లనే అంటు వ్యాధులు ప్రబలుతుంటాయని అంటున్నారు. అస్తవ్యస్తంగా మురికి కాలువలతో పాటు గ్రామాలకు సమీపంలో పెంట కుప్పలు, చెత్తా చెదారం పడివేయడం వల్ల ఈగలు దోమలు తదితర కీటకాల ద్వారా మలేరియా, డయేరియా, విష జ్వరాలు, చర్మ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. వర్షాలు పడిన వెంటనే బావులలో కొత్త నీరు చేరడం వాటిని క్లోరినేషన్ చేయకుండానే తాగిన ప్రజలు డయేరియా భారీన పడే అవకాశాలు ఉంటాయంటున్నారు. ఇప్పటికైనా ఏజెన్సీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమం చేయడంతో పాటు ప్రజలకు అంటు వ్యాధుల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పరిశీలకులు అంటున్నారు.



విత్తనాలు నాటేందుకు సిద్ధం చేసిన పంట పొలం

ఖరీఫ్ సాగుకు రైతుల సన్నద్ధం

తాంసి, మే 25 (ఆంధ్రజ్యోతి): రబీ సాగు సహితం ఈ సంవత్సరం రైతాంగానికి తీవ్ర నష్టా లతో పాటు కష్టాలను చవిచూయించింది. అడుగంటిన భూగర్భ జలాలతో పాటు మండు తున్న ఎండల కారణంగా అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది.. రబి పంటల దిగుబడులు సైతం గణనీయంగా తగ్గిపోయాయి. చేతికి వచ్చే పంట అడుగంటుతున్న భూగర్భ జలాల కారణంగా పూర్తిగా ఎండు బారిపోయాయి. కష్టాలు, నష్టాలు పక్కనపెట్టి మళ్లీ ఖరీఫ్ సాగు కోసం రైతాంగం తమ పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. గత మూడు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కూడా కురుస్తున్నాయి. గతంలో కంటే ఈ ఏడు ముందుగానే విత్తనాలు నాటేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు.

వచ్చే నెల 6 నుంచి 19 వరకు బడిబాట

● షెడ్యూల్,మార్గదర్శకాలు జారీ చేసిన పాఠశాల విద్యాశాఖ



భైంసాలో బడిబాట నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

భైంసా, మే 25 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం వచ్చే నెల 6 నుంచి 19వ తేదీ వరకు ఆచార్య జయశంకర్ బడిబాట నిర్వహించాలని విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నరసింహారెడ్డి బడిబాట కార్యక్రమ షెడ్యూల్ తో పాటు ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేశారు.

● బడి బాట షెడ్యూల్ కార్యక్రమాలు ఇలా ..

● జూన్ 6న స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున గ్రామ సభ నిర్వహించాలి. ● 7న ఉపాధ్యాయులు ప్రతీ ఇంటిని సందర్శించి బడీడు పిల్లలను గుర్తించాలి.

● 8,9,10 తేదీల్లో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం, అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన చేపట్టాలి. డ్రాపౌట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడంతో పాటు ప్రత్యేకావసరాలున్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలి. ● 11న జూన్ 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష. ● 12న అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలి. విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించాలి.

● 13న ప్రజాప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆహ్వానించి సామూహిక అక్షరాభ్యాసం, బాలసభ నిర్వహించాలి. ● 16న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) , లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (లిప్) దినోత్సవం జరపాలి. ● 17న సమీకృత విద్య, బాలిక విద్యా దినోత్సవం నిర్వహించాలి. ● 18న తల్లిదండ్రులను, గ్రామస్థులను ఆహ్వానించి తరగతి గదుల డిజిటలీకరణ, ఇతర ఆధునీక సౌకర్యాలను చూపించాలి. ● 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించాలి.

ఆరోగ్య ప్రదాయిని.. అల్లనేరేడు

● ప్రతీఒక్కరు మెచ్చిన పండు ● తింటే ఎంతో ఆరోగ్యం

భైంసా, మే 25 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతియే సహజసిద్ధంగా ఆరోగ్యకరమైన వివిధ రకాల పండ్లను అంద జేస్తుంది. చలికాలంలో జామపండ్లు, సీతాఫలం, వేసవి కాలంలో మామిడి పండ్లు, చివరలో అల్లనేరేడు పండ్లు ఇలా సీజన్‌ను బట్టి వివిధ రకాల పండ్లు మనకు మార్కెట్‌లో లభిస్తుంటాయి. ప్రకృతి అందించే సీజనల్ పండ్లు తింటే ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు. మే,జూన్ మాసాలలో లభించే అల్లనేరేడు పండ్లు తినడంతో వివిధ రకాల రోగాలు దూరమవుతాయని వైద్యులు సూచిస్తుంటారు. ప్రస్తుత సీజన్‌లో వస్తున్న అల్లనేరేడు పండ్లకు మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉంది. షుగర్ వ్యాధిగ్రస్తులకు వగరు, తీపి ఉండే నేరెడి పండు ఎంతగానో ఆరోగ్యకరం ఈ పండ్లలో ఆక్సాలిన్ ఆమ్లం లాంటివి ఉంటాయి. పచ్చిగా ఉండే వాటిని వెనిగర్ తయారీకి, పండిన వాటిని సాస్ తయారు చేయడానికి వాడతారు. నేరెడు పండ్లు నలుపు, వంగరంగు రెండు మిళితమై ఉంటాయి.

● అప్పట్లో సీతారాముల ఆహారం

మన ఇతిహాసాల్లో కూడా అల్లనేరెడు పండ్లకు విశిష్టత ఉంది. రామాయణంలో శ్రీరాముడి వనవాసం చేసే సమయంలో ఎక్కువగా ఈ పండ్ల తోనే కాలం గడిపినట్లు పూర్వీకులు చెబుతారు. కొన్ని ప్రాంతాల్లో ఈ పండ్లను దేవత పండ్లుగా అభివర్ణిస్తారు. ఈ పండ్లు మే రెండవ వారం నుంచి జూన్ నెల వరు అధికంగా లభిస్తుంటాయి.

● రంగుమారే పండ్లతో జాగ్రత్త

బాగా పండిన నేరెడు పండ్లు చూడడానికి ఇంకు మరకలు, అందులో తెల్లని గుజ్జులాంటి పదార్థం ఉంటుంది. పలుచగా ఉంటే పైపొరల్లో మాత్రం చిక్కటి రంగు ఉంటుంది. ఆ రంగును ఆకర్షణీయంగా చేయడానికి అమ్మకందారులు స్వల్పంగా నూనెను రాస్తుంటారు. మార్కెట్‌లో కొనుగోలు చేసే పండ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. వీటిని కొనుగోలు చేశాక ఉప్పు నీటిలో వేసి కడిగి తింటే ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది. అంతేగాకుండా ఇందులో శాస్త్రీయత ఉందని అపర సంజీవనిగా పని చేస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

● నేరేడుపండ్లతో పలు వ్యాధుల నివారణ

● నేరెడు జ్యూస్ తాగితే కడుపులో ఉండే నులి పురుగులు చనిపోతాయి.

● నోటి క్యాన్సర్ నివారణకు నేరెడి జ్యూస్ ఎంతగానో తోడ్పతుంది. తలలో చుండ్రు నివారణకు ఈ పండ్లు ఎంతో ఉపయోగపడతాయి.

● మధుమేహం బాధితులకు నేరెడు పండ్లు, వరంలాంటివి ఇవి తింటే షుగర్ పెరగదు.

● నేరేడు పండ్ల గింజలు పొడిని కాచివడపోసి తాగితే శరీరంలోని చక్కెర నిల్వల స్థాయి తగ్గుతుంది.

● మూత్రాశయ సంబంధిత వ్యాధులకు నేరేడు పండ్లు దోహద పడతాయి



అల్లనేరేడు చెట్టుకు విరగబూసిన పండ్లు

● మూత్రం రాక ఇబ్బంది పడుతున్నప్పుడు నేరేడు తింటే మంచిదని వైద్యులు సూచనలు చేస్తారు.

● నోటిపూత, చిగుళ్ల వ్యాధులు, దంతావయంతో బాధపడేవారు నేరెడు ఆకుల రసాన్ని రోజు పుక్కిలిస్తే తగ్గు ముఖం పడుతుంది.

● నేరెడు విత్తనాల బెరడును కాచి, చల్లార్చి, వడగట్టి తాగితే అతిసారం తగ్గుతుంది.

● నేరెడు జ్యూస్ జీర్ణశక్తిని పెంచుతుంది. వాటి వాడకం వల్ల వ్యాధి నిరోధర శక్తిని పెరిగి రోగాలు దూరమవుతాయి.

● ఈ పండ్లలో ఏ, సీ విటమిన్లతో పాటు కాల్షియం ఉంటుంది.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.6 । కనిష్ఠం 26.9
నిర్మల్ జిల్లా వార్తలు
8
సోమవారం 26 మే 2025





మస్కాపూర్ అర్బన్ పార్క్‌లో సంచరిస్తున్న జింకలు

కవ్వాల్‌లో వన్యప్రాణుల సందడి



- వరుస వర్షాలతో వన్యప్రాణుల్లో కొత్త హుషారు
- మృగశిరకు ముందే అడవి తల్లికి కొత్త చిగురు
- పచ్చని పైరును మేస్తూ రోడ్డు పక్కన మందలుగా సంచరిస్తున్నజింకలు
- అడవి దాటకుండా అభయారణ్యంలో కందకాలు పెద్దపులికి హాని కలిగించకుండా పకడ్బందీ ఏర్పాట్లు
- సంరక్షణలో సామాన్యుల పాత్రపై అటవీశాఖ వ్యూహాలు
- వేటను అరికట్టేందుకు ఒక్కో బీట్ ఆఫీసర్‌కి 3 వేల ఎకరాల భూభాగం కేటాయింపు



కవ్వాల్ అడవిలో సంచరిస్తున్న వన్యప్రాణులు



ఖానాపూర్, మే25 (ఆంధ్రజ్యోతి) : మొన్నటివరకు ఎండవేడిమి తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ జనావాసాల్లోకి వచ్చిన వన్యప్రా ణుల్లో వరుసగా ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలు కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. మృగశిర కార్తెకు ముందే అడవితల్లి పచ్చని పైరు తొడిగింది. ఈ పచ్చని పైరును మేస్తూ పచ్చిక బయళ్లను వదిలి శాకాహార జం తువులు కవ్వాల్ అభయారణ్యంలో రోడ్ల పక్కన సంచరిస్తూ సందడి చేస్తున్నాయి. జింకలు, దుప్పులు, కొండ గొర్రెలు, నీలుగాయిలు, అడవి గేదెలు లాంటి శాకాహార జంతువులు చెట్ల కొమ్మలను మేస్తూ మందలు గా సంచరిస్తున్నాయి. కవ్వాల్ అభయారణ్యంలో రోడ్డు పక్కన శాకాహార జంతువులు మేతకు వస్తుండగా వాటిని వేటాడేందుకు మాంసాహార జంతువులైన చిరుతలు, ఎలుగుబంట్లు, అడవి కుక్కలు లాంటివి సైతం అభయారణ్యంలో రోడ్డు దాటుతూ కనిపిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం కవ్వాల్ అభయారణ్యం పరిధిలోని ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్, ఉడుంపూర్, ఇంధన్‌పెల్లి, జన్నారం రహదారులపై ప్రయాణించే వాహనదారులకు వన్యప్రాణులు రోడ్డు పక్కనే దర్శన మిస్తూ కనువిందు చేస్తున్నాయి. ఓవైపు పచ్చని పైరు తొడిగిన అడవితల్లి అందాలు మరోవైపు పక్షుల కిలకిల రావాలు వినిపిస్తుండగా అక్కడక్కడ దర్శనమిచ్చే వన్యప్రాణులతో ఈ ప్రాంతంలో ప్రయాణించే ప్రయాణికులు పరవశించిపోతున్నారు.

మృగశిరకు ముందే అడవి తల్లికి పచ్చని హారం

తుపాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా భారీవర్షాలు కురుస్తుండడంతో కవ్వాల్ అభయారణ్యంలో మృగశిర కార్తెకు ముందే అడవితల్లి పచ్చని పైరు తొడిగింది. నిన్న మొన్నటివరకు ఎండిపోయి మోడు వారినట్లు దర్శనమిచ్చిన చెట్లన్నీ ఇప్పుడు పచ్చని చిగురుతో కళకళలాడుతూ కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ముందస్తుగానే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో ఇక అడవుల్లో పచ్చిక బయళ్లన్నీ గడ్డితో కళకళలాడనున్నాయి. తాజాగా కురుస్తున్న వర్షాలకి అడవిలో పచ్చిక బయళ్లన్నీ మొలకెత్తిన గడ్డితో దర్శనమిస్తున్నాయి. ఓవైపు చిగురిస్తున్న చెట్లు మరోవైపు భూమిని చీల్చుకుని మొలకెత్తుతున్నగడ్డితో కవ్వాల్ అభయారణ్యంలో అడవి తల్లి ముందస్తుగానే పచ్చల హారాన్ని ధరించినట్లు దర్శనమిస్తోంది.

వన్యప్రాణుల కదలికలపై నిరంతర నిఘా

సకల జీవజాతులకు నిలయమైన కవ్వాల్ అభయారణ్యంలో వన్యప్రాణులకు ఎటువంటి హాని జరగకుండా అటవీ శాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెబుతున్నారు. పెద్దపులుల ఆవాసంగా ఏర్పాటు చేసిన కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో కోర్ ఏరియా, బఫర్ ఏరియాగా అడవిని గుర్తించి సదరు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలు అన్నింటిని ముమ్మరంగా చేపడుతున్నారు. వన్యప్రాణులు అడవిని దాటి జనావాసాల్లోకి రాకుండా పెద్ద కందకాలను తవ్విస్తున్నట్లు చెబుతున్నారు. వన్యప్రాణులకు తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అడవుల్లో నీటి తొట్టిలను ఏర్పాటు చేశారు. అడవిని వదిలి కోతులు జనావాసాల్లోకి భారీగా వస్తుండడంతో ఫ్రూట్‌బేరింగ్ మొక్కల పెంపకాలను చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు. వన్యప్రాణులకు కదలికలను గుర్తించేందుకు ఖానాపూర్ డివిజన్ పరిధిలో 400లకు పైగా కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. వన్యప్రాణులకు హానితలపెట్టే వేటగాళ్లను పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు నిరంతరం నిఘాను ఏర్పాటుచేసినట్లు చెబుతున్నారు. ఇటీవల కాలంలో అడవులలో పన్నిన ఉచ్చులను గుర్తించి వాటికి కారకులైన వారిని బైండోవర్ సైతం చేసినట్లు అధికారులు చెబుతున్నారు. అడవుల్లో వన్యప్రాణులను హతమార్చేందుకు ఏర్పాటు చేసిన 50కిలోల వరకు బైండింగ్ వైర్ ఉచ్చులను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎప్పటికప్పుడు వన్యప్రాణుల వేటకోసం వెళ్లే వేటగాళ్లపై దృష్టి సారించి అభయారణ్యంలో వేటను నివారించే దిశగా చర్యలు చేపడుతున్నారు.


పెద్దపులి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

కవ్వాల్ అభయారణ్యంలో విశిష్ట అతిథిగా అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే జంతువు పెద్దపులి. మహారాష్ట్ర ప్రాంతం నుంచి కవ్వాల్ టైగర్ జోన్‌లోకి ఉన్న కారిడార్ ద్వారా నిరంతరం పెద్దపులి రాకపోకలను సాగిస్తూ ఉంటుంది. కొద్దిరోజుల క్రితం మహారాష్ట్ర నుండి ఆదిలాబాద్ జిల్లా బోథ్ మీదుగా పెద్దపులి నిర్మల్ జిల్లాలోకి చేరుకుని సారంగాపూర్ మండలంలోని అడెల్లి, మహమూబ్‌ఘాట్, మామడ మండలంలోనితాండ్ర, పెంబి మండలాల మీదుగా కవ్వాల్ అభయారణ్యమంతా సంచరించింది. ఇలా నిరంతరం అడవిలో ఉన్న కారిడార్ గుండా సంచరించే పెద్దపులికి ఎటువంటి హాని తలపెట్టకుండా సామాన్యులను సైతం వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వామ్యం చేసేలా అటవీశాఖ పకడ్బందీ చర్యలను చేపట్టింది. ఇందుకుగాను మార్చి, ఏప్రిల్ నెలల్లో ఒక ఖానాపూర్ డివిజన్ పరిధిలోనే 40కి పైగా అవగాహన సదస్సులు నిర్వహించి అడవుల్లోకి నిరతరం వెళ్లే పశువుల కాపరులు, మేకల కాపరులకు వన్య ప్రాణుల సంరక్షణకు అటవీ శాఖకు సహకరించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ఒక్కో బీట్ ఆఫీసర్‌కి 3వేల ఎకరాల భూభాగాన్ని కేటాయిస్తూ నిరంతర పర్యవేక్షణను కొనసాగిస్తున్నారు. తాజాగా కురుస్తున్న వర్షాలకు పచ్చగా మారిన అడవితల్లి ఒడిలోహాయిగా సంచరించే శాకాహార, మాంసాహార జంతువులకు ఎటువంటి ఇక్కట్లు తలపెట్టకుండా అటవీ శాఖ అప్రమత్తమైంది. కవ్వాల్ అభయారణ్యంలో శాకాహార జంతువులు, మాంసాహార జంతువులతో ఈ ప్రాంతం గుండా వచ్చిపోయే వారికి కనువిందు చేస్తుండడంతో అభయారణ్యంలో అందలను వీక్షించేందుకు పలువురు ఇక్కడి తరలివస్తున్నారు.

వన్య ప్రాణుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

- సంతోష్, ఎఫ్‌డీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్, ఖానాపూర్

ఖానాపూర్ డివిజన్ పరిధిలో వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. ఇదివరకే అడవుల్లో 400 పైగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేశాం. స్థానికుల సహకారంతో వేటను నిరోధించేలా పశువుల కాపరులకు అవగాహన సదస్సులు ఏర్పాటుచేశాం. ఒక్కో బీట్ పరిధిలో ఒక్కో ఎఫ్‌బీవోకి మూడు వేల ఎకరాల భూభాగాన్ని కేటాయించి నిరంతరం సిబ్బందితో పర్యవేక్షణ కొనసాగిస్తున్నాం.



నీటి తొట్టెల వద్ద కెమెరా ట్రాప్‌కు చిక్కిన చిరుతపులి



మృతి చెందిన గొర్రెలు

క్రిమి సంహారక మందు కలిపిన నీరు తాగి
మేకలు, గొర్రెల మృతి

కడెం, మే25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిల్దార్ నగర్ గ్రామానికి చెందిన జక్కుల కొమురెల్లి ఆదివారం మధ్యాహ్నం తమ మేకలు, గొర్రెలను మేపడానికి తీసుకెళ్లాడు. గ్రామంలో గల తోకల రవీందర్‌కు చెందిన విరిసిన మొక్కజొన్న తోటలోకి తీసుకెళ్లి మేపాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న క్రిమి సంహారక మందు కలిపిన నీటిని మేకలు తాగడంతో అస్వస్థతకు గురై ఆరు మేకలు, రెండు గొర్రెలు ఒక చిన్న మేకపిల్ల మృతిచెందాయి. దాదాపు 2లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు జక్కుల కొమురెల్లి తెలిపారు. తమకు ప్రభుత్వం పశువైద్యశాఖ ఉన్నతాధికారులు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు జక్కుల కొమురెల్లి అధికారులను కోరారు.

బాసరలో పెరుగుతున్న భక్తుల రద్దీ

- వందల సంఖ్యలో చిన్నారులకు అక్షర శ్రీకార పూజలు



పిల్లలకు అక్షర శ్రీకార పూజలు జరిపిస్తున్న భక్తులు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బాసర, మే 25 (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతీ అమ్మవారి క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవులు పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివసున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో అమ్మవారి నిలయం భక్తులతో కిటకిటలాడింది. గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించి భక్తులు అమ్మవారిని దర్శించుకన్నారు. రెండు అక్షర శ్రీకార మండపాల్లో భక్తులు తమ పిల్లలకు అక్షర శ్రీకార పూజలు జరిపించుకున్నారు. 1000 టికెట్ మండపంలో 185, రూ.150 టికెట్ల మండపంలో 240 మంది చిన్నారులకు అక్షర శ్రీకార పూజలు జరిగాయి. వేసవి సెలవులు చివరి రోజులు సమీపిస్తుండటంతో భక్తుల రద్దీ మరికొన్ని రోజులు ఇలాగే ఉంటుందని దేవస్థాన అధికారులు పేర్కొన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రామపాలన అధికారి నియామక పరీక్ష

నిర్మల్‌రూరల్, మే25 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని చాణక్య హైస్కూల్‌లో ఆదివారం గ్రామపాలన అధికారుల నియామకానికి సంబంధించిన పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 105 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 96 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 9 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ, పర్యవేక్షణ కోసం అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేపట్టామని అధికారులు తెలిపారు. కేంద్రంలో ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష ముగిసిందని వెల్లడించారు.

ఇద్దరిపై కేసు నమోదు

నర్సాపూర్(జి), మే 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అర్లి(కే) గ్రామానికి చెందిన సిర్మని ఎల్లన్న, ఆయన కూతురు కృష్ణప్రియలపై శుక్రవారం అర్ధరాత్రి కర్రలతో దాడి చేసినందుకు గాను ఇద్దరిపై కేసునమోదు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. పాత కక్షలతో సిర్మని ముత్యం, ఉమావతి కలిసి సిర్మని ఎల్లన్న ఇంటికి వెళ్లి తలపై కర్రలతో దాడిచేశారు. అడ్డుపడిన కూతురు కృష్ణప్రియపై కూడా దాడి చేశారు. చికిత్స అనంతరం శనివారం సిర్మని ముత్యం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఇన్‌చార్జి ఎస్సై శంకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామాల్లో ఇష్టారీతిన వెలిసిన బెల్ట్‌షాపులను తొలగించాలని మండల ప్రజలు పోలీసులను కోరుతున్నారు.



పొన్కల్ ఐకేపీ సెంటర్‌లో కుప్పలుగా పడి ఉన్న ధాన్యం

మామడలో భారీ వర్షం

- తడిసిన ధాన్యం.. ఆందోళనలో రైతులు

మామడ, మే25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొన్కల్, దిమ్మదుర్తి, నల్దుర్తి తదితర గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ధాన్యం కుప్పల కిందకు నీరు రాకుండా రైతులు నానా తంటాలు పడ్డారు. చేతికొచ్చిన పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత 15రోజుల నుంచి కొనుగోలు కేంద్రంలో కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయి. గత కొన్ని రోజులు కురుస్తున్న వర్షానికి ధాన్యం కడిసి మొలకలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



దిమ్మదుర్తి ఐకేపీ సెంటర్‌లో మొలకలు వచ్చిన వడ్లు



ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

అడెల్లి పోచమ్మకు ప్రత్యేక పూజలు

సారంగాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మతల్లీ దీవించు.. అంటూ మొక్కులను చెల్లించకున్నారు. ఆలయానికి ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కారింనగర్ జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులను మొక్కి అమ్మవారికి పెరుగన్నాన్ని నైవేద్యంగా సమర్పించారు. భక్తులు పూనకం వచ్చిన భక్తుల వద్ద జాతకాలను సరిచూసుకున్నారు. ఇన్‌చార్జ్ ఈవో రమేష్ ఆలయంలో మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండడానికి గట్టి చర్యలు తీసుకున్నారు. అలాగే తాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టారు. దీంతోపాటు ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం ఉచితంగా ప్రకటించడంతో అడెల్లి మహాపోచమ్మ ఆలయం వద్దకు ఆర్టీసీ బస్సులలో మహిళ ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

దిలావర్‌పూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన దిలావర్‌పూర్ మండలం కంజర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. దిలావర్‌పూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కంజర్ గ్రామానికి చెందిన కోంద్రు ఎర్రన్న (49) గత కొన్ని నెలలుగా మద్యానికి బానిసయ్యాడు. ఆదివారం కూడా మద్యం తాగాడు. అదే మత్తులో గ్రామ పక్కనే ఉన్న మామిడితోటలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. భార్య నర్సవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- కిషన్ సెల్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న అన్వేష్‌రెడ్డి

సారంగాపూర్, మే 25 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని కిషన్ సెల్ కార్పొరేషన్‌చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల స్థానిక రాజీవ్ కాటన్ మార్కెట్ యార్డులో కౌట్ల(బీ) సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ఆయన సందర్శించి రైతులను వివరాలు అడిగి తెలుసుకొని అదనపు కలెక్టర్ సైజన్ అహ్మద్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాలని వెనువెంటనే లారీలను ఏర్పాటు చేసి తూకం చేసినటువంటి ధాన్యం రైస్ మిల్లర్లకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యంను కొనుగోలు చేస్తామని ఆందోళన చెందవద్దని రైతులకు హామి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తుందని, తడిసిన వరి ధాన్యాన్ని తప్పకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని తెలిపారు.

● అడెల్లి అమ్మవారిని దర్శించుకున్న కిషన్‌సెల్ చైర్మన్

ప్రసిద్ధి గాంచిన అడెల్లి ఆలయంలో కిషన్‌సెల్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పూజారి శ్రీనివాస్ వీరికి అమ్మవారి హారతినిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలయ చైర్మన్ భోజాగౌడ్ శాలువతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ఐరా నారాయణరెడ్డి, నాయకులు ఒల్లత్రి నారాయణరెడ్డి, అట్ల ముత్యంరెడ్డి, కండెల భూమన్న, నక్క రాజన్న, నర్సారెడ్డిలతో పాటు రైతులున్నారు.



వేదికపై 2009-10 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు

వడ్యాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

లక్ష్మణచాంద, మే 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్యాల్ గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో 2009-10 బ్యాచ్‌కు చెందిన జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠాలను బోధించిన ఉపాధ్యాయులకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అప్పటి విద్యార్థులు ఇప్పుడు ఆయా రంగాల్లో ఎదిగిన తీరును చూసి గురువులు మురిసిపోయారు. కార్యక్రమంలో గురువులు సంగీత, వకుళా కుమారి, జయశ్రీ, నారాయణ, లక్ష్మణ్, విజయ్ కుమార్, రమేష్, సుధీర్, రమణారావు, రవి కుమార్, సాగర్‌రెడ్డి, చంద్రకాంత్, నారాయణ, కిషోర్, మోహన్‌రావు, భూపతిలతో పాటు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.